Press clippings - 12.04.2012

టెలి కమ్యూనికేషన్ రంగంలో అగ్రగామి ఈసీఐఎల్: గోపాలకృష్ణ

నాగారం, ఏప్రిల్ 11(ఆన్‌లైన్): టెలి కమ్యూనికేషన్, ఈవీఎం రంగంలో దేశంలోనే ఈసీఐఎల్ కంపెనీ అత్యున్నత స్థాయిలోగుర్తింపు పొందిందని ఆ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గోపాలకృష్ణ పేర్కొన్నారు. ఈసీఐఎల్ కంపెనీ ప్రారంభించి 46 సంవత్సరాలను పురస్కరించుకుని కంపెనీ మెయిన్‌గేట్ ఎదురుగా ఫార్మే షన్ డే ఉత్సవాలను ఘనంగా జరుపు కున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా విచ్చేసిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గోపాలకృష్ణ ఈసీఐఎల్ కంపెనీ పితామ హుడు డాక్టర్ ఏఎస్‌రావు విగ్రహానికి పూల మాలాలు వేసి ఘనంగా నివా ళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

ఏఎస్‌రావు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న ఈసీఐఎల్ డైరెక్టర్ గోపాలకృష్ణ తదితరులు

...టేషన్ తదితర ఉత్పత్తులను సాధించడంలో ఈసీఐఎల్

హైదరాబాద్ నగరంలో ఈసీఐఎల్ కంపెనీ ఏర్పాటు ఆంధ్రప్రదేశ్‌కే తల మానికంగా నిలిచిందని ఆయన కొని యాడారు. రూ.1500 కోట్ల టర్నోవ ర్‌లో ఉన్న కంపెనీ వార్షిక ఉత్పత్తు లను రూ.1750 కోట్ల టర్నోవర్ పెంచేందుకు అధికారులు, సిబ్బంది కృషితోనే సాధ్యమైనందన్నారు. ప్రతి ష్ఠాత్మకమైన ఈసీఐఎల్ కంపెనీలో టెలి కమ్యూనికేషన్స్, ఈవీఎం, కంట్రోల్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఫర్ న్యూక్లియర్ పవర్ ప్లాంట్, ఇంటిగ్రే టేడ్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎయిర్ ఫోర్స్ ఇన్ ఇండియా అండ్ ఎబ్రాడ్, లేడియేషన్ రిటెక్టర్ అండ్ ఇన్‌స్ట్రుమెం టేషన్ తదితర ఉత్పత్తులను సాధించడంలో ఈసీఐఎల్ కంపెనీ అభివృద్ధి పథంలో దూకుసు కుపోతుందన్న ఆశాభావాన్ని ఎగ్జి క్యూటివ్ డైరెక్టర్ గోపాలకృష్ణ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈసీఐఎల్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణ ప్రసాద్, కాంట్రాక్ట్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ రావు, పీఆర్‌వో లక్ష్మీనారాయణ, రాములు, తదితరులు పాల్గొన్నారు.

Andhra Jyothi

ఈసీఐఎల్ సేవలు విశిష్ఠమైనవి

ఆవిర్భావ వేడుకల్లో ఈడీ గోపాల కృష్ణ

డాక్టర్ ఏఎస్‌రావువిగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఉద్యోగులు

కుషాయిగూడ, న్యూస్‌టుడే: ఈసీఐఎల్ సంస్థ దేశంలోని అన్ని రంగాలకు విశిష్ఠ సేవలను అందిస్తోందని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సీహెచ్.వీఆర్ఎస్ గోపాల కృష్ణ పేర్కొన్నారు. ఈసీఐఎల్ కంపెనీ 45వ అవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సీహెచ్. వీఆర్ఎస్ గోపాల కృష్ణ మాట్లాడుతూ ఉద్యోగుల సమష్టి కృషితో ఈసీఐఎల్ కంపెనీ అవిర్భావ దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. స్వదేశీ పరిజ్ఞానంతో ఈసీఐఎల్ సంస్థ రూపొందించిన రౌటర్స్‌ను ఢిల్లీలో బుధవారం ప్రదర్శించారని, ఈ కార్యక్రమానికి ఈసీఐఎల్ సంస్థ నుంచి సీఎండీ వైఎస్ మయ్యా హాజరయ్యా రని తెలిపారు. ఇన్నాళ్లు టెలికాంకు సంబంధించిన రౌటర్స్ వ్యవస్థను విదేశాల నుంచి ఎగుమతి చేసుకున్నామని, ఇకపై ఈపరిజ్ఞానాన్ని మన దేశంలోనే రూపొందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈసీఓఏ అధ్యక్షులు క్రిష్ణ ప్రసాద్, కార్యదర్శి డి.రాములు, కార్యదర్శి రాజేశ్వర్‌రావు, భాస్కర్‌రెడ్డి, లక్ష్మినారాయణ, రాఘవచారి పాల్గొన్నారు.

Enaadu

ఘనంగా ఈసీఐఎల్ వ్యవస్థాపక దినోత్సవం

కుషాయిగూడ, న్యూస్‌లైన్: ఎలక్ట్రానిక్స్ కార్పొరే షన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్) వ్యవస్థాపకుడు డాక్టర్ అయ్యంగారి సాంబశివ రావు ఆశయాల మేరకు ప్రతి ఉద్యోగి సంస్థ అభివృద్ధికి పాటు పడాలని ఈసీఐఎల్ ఈడీ గోపాలకృష్ణ సూచించారు. బుధవారం ఈసీ ఐఎల్ వ్యవస్థాక దినోత్సవాన్ని (కార్పొరేషన్ డే) ఉద్యోగులు, కార్మికులు ఘనంగా నిర్వ హించారు. ఏఎస్ రావు విగ్రహానికి పూలమా లలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గోపాలకృష్ణ మాట్లాడుతూ.. గత ఆర్థిక సంసవ త్సరం ₹1300 కోట్ల టర్నోవర్ సాధించగా, ఈసారి ₹1500 కోట్ల టర్నోవర్ లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఆఫీ సర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణ ప్రసాద్, కార్యదర్శి డి.రాములు, స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి రాజేశ్వర్ రావు తదిత రులు పాల్గొన్నారు.

Sakshi

గురువారం 12.04.2012 — విశాలాంధ్ర-హైదరాబాద్

ఇసిఐఎల్ విజయపథం..

నేడు ఆవిర్భావ దినోత్సవం



చర్లపల్లి, (వి.వి) : ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఇసిఐఎల్) ఎలక్ట్రానిక్స్‌తోపాటు అణుఇందన (న్యూక్లియర్) డిఫెన్స్ అంతరిక్షం, ఐటీ రంగాలకు మేలు చేసే, వ్యవసాయ తదితర రంగాలకు మేలు చేసే పలు పరికరాలను ఉత్పత్తి చేసిన ఘనత ఈ సంస్థ సొంతం. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరువ చేసిన ఖ్యాతి ఈసీఐఎల్‌దే. ఈ విషయంలో దేశంలోనే అగ్రగామిగా నిలుస్తున్న ఈ సంస్థ ఏప్రిల్ 11న ఆవిర్భావ దినోత్సవం జరుపుకున్న సందర్భంగా 45 వసంతాలు దాటి 46వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ప్రత్యేక కథనం...

1967లో డిపార్ట్‌మెంట్ అటామిక్ ఎనర్జీ (డీఏఈ)కి అనుబంధంగా 1967 ఏప్రిల్ 11న ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌ను కాప్రా సర్కిల్ కుషాయిగూడలో డాక్టర్ ఏఎస్.రావు ప్రారంభించారు. అప్పటి నుంచి మొదలు సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి టెలివిజన్లు, కంప్యూటర్లు, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్, అంతరిక్ష విభాగానికి సంబంధించిన అధునాతన యాంటెన్నాలు, సీసీ టీవీలకు సంబంధించిన మెటల్ డిటెక్టర్‌ను, కంటెయినర్, స్కానింగ్, సిస్టమ్స్, ఈ గవర్నన్స్ సొలహ్యాషన్స్ తదితర ఉత్పత్తులను ఇక్కడ తయారుచేస్తారు. నాణ్యత, పర్యావరణ పరిరక్షణ, వృత్తి సంబంధిత వైద్య, ఆరోగ్య జాగ్రత్తల విభాగాల్లో సంస్థ ఐఎస్ఓ సర్టిఫికెట్లను పొందింది. అదేవిధంగా 2010-11 సంవత్సరంలో రూ.1300 కోట్ల టర్నోవర్‌ను అధిగమించి ఈ సంవత్సరం రూ.1500 కోట్ల టర్నోవర్ సాధించడం ఈసీఐఎల్ కంపెనీకే సొంతం. ఈసీఐఎల్ కంపెనీలోని ఆఫీసర్స్ కార్మికుల పట్టుదల, కృషి వల్ల ఇది సాధ్యమైందనేది వాస్తవం. ఈ కంపెనీలో నాలుగు వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని, అదేవిధంగా దాదాపు రెండువేల మంది కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నారని అంచనా. ఈసీఐఎల్ మేనేజింగ్ డైరెక్టర్‌గా వైఎస్.మయ్యా కొనసాగుతున్నారు.

రక్షణ అణుఇంధన రంగంలో ప్రత్యేక ముద్ర

రక్షణ (డిఫెన్స్) అణు ఇందన రంగాల పురోభివృద్ధికి ఈసీఐఎల్ సేవలం దిస్తుంది. న్యూక్లియర్ పవర్ ప్లాంట్లలోని రియాక్టర్లకు కంట్రోల్ సిస్టమ్స్‌ను సరఫరా చేస్తుంది. న్యూక్లియర్ ఫ్యూయెల్ సైకిల్ (ప్రెషరైజ్డ్ హెవీ వాటర్ రియాక్టర్స్), (పీహెచ్‌డబ్ల్యూఆర్) పోస్ట్ బ్రీడర్, రియాక్టర్స్ (ఏఎఫ్‌బీఆర్) కంపాక్ట్ లైట్‌వాటర్ రియాక్టర్స్ రీప్రాసెసింగ్ ప్లాంట్లలో ఈసీఐఎల్ రూపొందించిన కంట్రోల్ సిస్టమ్స్ విజయవంతంగా నడుస్తుండటం గమనార్హం.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్...

ఈసీఐఎల్ సంస్థ తయారుచేస్తున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం దేశవ్యాప్తంగా జరుగుతున్న ఎన్నికల్లో వాడుతుండటం విశేషం. దీంతో ఎన్నికల ప్రక్రియ వ్యయం తగ్గడం, ఫలితాల వెల్లడికి సమయం తగ్గడం వంటి ప్రయోజనాలు చేకూరుతున్నాయి. అంతేకాకుండా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించిన ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకుంటూ వారికి అవసరమైన మందులు ఉచితంగా సరఫరా చేయడంలో ముందంజలో ఉంది.

ఏఎస్‌రావుకు ఘన నివాళి

ఇసీఐఎల్ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీహెచ్ వీఆర్ఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గోపాలకృష్ణ హాజరై ఏఎస్.రావు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కంపెనీని ఏఎస్.రావు స్థాపించి నందుకు చాలా



సంతోషంతో తాము పనిచేస్తున్నామని, ఎంతో కష్టపడి ఈ కంపెనీని దేశంలో అగ్రగామిగా చూపిస్తున్నామని, అదేవిధంగా వేరే రాష్ట్రాలు ముంబయి, ఢిల్లీల్లో ఈ కంపెనీని అభివృద్ధి పరుస్తామని అన్నారు. ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కృష్ణప్రసాద్, సెక్రటరీ డి.రాములు, యునియన్ జనరల్ సెక్రటరీ రాజేశ్వర్, రాఘవాచారి, రాజేశ్వర్, డి.రాములు తదితర కంపెనీ అధికారులు పాల్గొన్నారు.

Visalandhra

ఘనంగా ఈసీఐఎల్ కంపెనీ అవిర్భావ దినోత్సవం



ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతున్న గోపాలకృష్ణ

కుషాయిగూడ, ఏప్రిల్ 11(టీన్యూస్): ఈసీఐఎల్ కంపెనీ వ్యవస్థాపకులు డాక్టర్ ఏఎస్‌రావు కంపెనీని ప్రారంభించి ఎన్నో లక్షలాది కుటుంబాలకు జీవనోపాధి చూపించిన మహోన్నత వ్యక్తి అని ఆయన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని కంపెనీ యండీ గోపాల కృష్ణ కొనియాడారు. బుధవారం ఈసీఐఎల్ కంపెనీ అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కంపెనీ అవరణలో ఉన్న డాక్టర్ ఏఎస్‌రావు విగ్రహానికి పూల మాలలు వేసి అవిర్భవ దినోత్సవ వేడుకలను గోపాల కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఈసీఐఎల్ కంపెనీ ఉద్యోగులు, కార్మికులు మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. ఈసీఐఎల్ 2011-12 సంవత్సరానికి దాదాపు 1400 వందల కోట్ల సేల్స్, 1500 వందల కోట్లకు పైగా టర్నోవర్ సాధించి 50 కోట్లకు లాభాలు గడించిందని ఈ కృషి ఫలితమంతా కార్మికులదే నన్నారు. డాక్టర్ ఏఎస్‌రావు స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ గొప్ప శాస్త్ర వేత్తలు కావాలని విద్యార్థిని విద్యార్థులకు ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఈసీఐఎల్ కంపెనీ పీఆర్వోలు లక్ష్మీనారాయణ, రాఘవచారి, కంపెనీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కృష్ణప్రసాద్, సెక్రటరీ డి. రాములు, జనరల్ సెక్రటరీ రాజేశ్వర్, గోపాల్‌రావు, కార్మికులు పాల్గొన్నారు.

Namaste Telangana